
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
పశ్చిమ గోదావరి
జిల్లా వార్తలు
5
ఆదివారం 14 జనవరి 2023



భోగభాగ్యాల భోగి



- పశ్చిమకు సంక్రాంతి కళ.. నేడు భోగి
- మార్కెట్లు కిటకిట.. సందడిగా రోడ్లు
- వాహనాలన్నీ పల్లెల వైపు పరుగులు
- రైళ్లు, బస్సులు, కార్లలో బంధువులు రాక

పండుగ జోష్



భీమవరం టౌన్/క్రైం, జనవరి 13: పశ్చిమకు సంక్రాం తి సందడి మొదలైంది. ఎక్కడ చూసినా రోడ్లపై జనమే జనం. కార్లు, బైక్‌లు, బస్సుల పరుగులు తీస్తున్నాయి. ఇతర ప్రాంతాల్లో స్థిరపడిన వారు పండుగ మూడు రోజులు సొంతూళ్లలో గడిపేందుకు వేలాది మంది వస్తున్నారు. ఈ ప్రభావం భీమవరం పట్టణంపై కనిపించింది. గత ఏడాదికంటే ఈసారి వచ్చే వారి సంఖ్య భారీగా పెరిగింది. దీనికి కారణం శని, ఆది, సోమవారాలు వరుస సెలవులు రావడమే. శనివారం ఉదయం నుంచి భీమవరం పట్టణ ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ రద్దీ గణనీయంగా పెరిగింది. బంధువుల సందడి కనిపించింది. సంక్రాంతి అంటే గోదావరి జిల్లా వారికి ఎనలేని ఉత్సాహం. అందులోను తీర ప్రాంతమైన పాలకొల్లు, నరసాపురం ప్రాంతాల్లో ఈ సందడి మరింత ఎక్కువ కనిపిస్తుంది. తెలుగు వారి పల్లె లోగిళ్లలో నాలుగు రోజులపాటు సందడి ఉత్సాహం చెప్పలేనిది. అందుకే రైళ్లు, బస్సులే కాకుండా కార్లు సైతం వేసుకుని శనివారం ఉదయానికే పల్లెలకు చేరుకున్నారు. వేలాది వాహనాల రాక జరుగుతోంది. అందుకే రోడ్లని రద్దీతో నిండిపోయాయి. భోగి రోజు ఆదివారం లక్షల్లో ఈ ప్రాంతానికి రానున్నారు. సంక్రాంతికి వచ్చే జనంతో భీమవరం, తాడేపల్లిగూడెం, తణుకు, నరసాపురం, పాలకొల్లు, ఆకివీడు, పెనుగొండ, మార్టేరు, ఆచంట, ఉండి, గణపవరం వంటి మండలాల్లో మార్కెట్‌లు కిటకిటలాడుతున్నాయి. వారం రోజులుగా వస్త్రాలు, ఎలక్ట్రానిక్ వస్తువులపై ప్రత్యేక ఆఫర్లు ఇవ్వడంతో కోలాహలం నెలకొంది. మరోవైపు దేవాలయాల్లో ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. భీమవరం మావుళ్లమ్మతోపాటు, ఆచంట, మొగల్తూరు తదితర ప్రాంతాల్లో గ్రామ దేవతల ఉత్సవాలు వారంపాటు జరగనున్నాయి. సంక్రాంతి ఆధ్యాత్మిక శోభ వెల్లివిరుస్తోంది.

భీమవరంలో ట్రాఫిక్ జామ్

భోగి ముందు రోజు శనివారం భీమవరం పట్టణ కూడళ్ల ట్రాఫిక్ రద్దీతో నిండిపోయాయి. ఎక్కువగా కర్ణాటక, తెలంగాణల నుంచి వచ్చిన వాహనాలతో కిటకిటలాడాయి. చాలామంది ట్రాఫిక్‌లో ఇరుక్కుపోయి నానా అవస్థలు పడ్డారు. కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వారు ఒకరోజు ముందుగానే జిల్లాకు రావడంతో పట్టణం రద్దీతోపాటు హోటల్స్, లాడ్జిలు ఫుల్‌గా కనిపించాయి. సినిమా థియేటర్స్, షాపింగ్ మాల్స్, వస్త్ర దుకాణాలు, బంగారు దుకాణాల వద్ద రద్దీ బాగా కనిపించింది. ట్రాఫిక్ రద్దీ కారణంగా వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. ప్రధాన కూడళ్లల్లో కొన్నిచోట్ల ట్రాఫిక్ పోలీసులు కనిపించలేదు. గతంలో మాదిరి కాకుండా భీమవరం జిల్లాకేంద్రంగా మారడంతో ట్రాఫిక్ సిబ్బందిని పెంచారు. కాని, సిబ్బంది ఎక్కువగా బందోబస్తులకు వెళ్లడంతో చాలావరకు కొరత కనిపించింది.





భీమవరంలో గంటల తరబడి నిలిచిపోయిన ట్రాఫిక్



సంక్రాంతికి ఆహ్వానం

పల్లెలకు ఎన్నికల పందెం కోళ్లు

'రండి మాట్లాడుకుందాం సమయం లేదు. ఇప్పటికిప్పుడే అన్నీ మాట్లాడుకుంటే తప్ప సవ్యంగా ఒడ్డెక్కలేం. చేతిలో సరుకు తక్కువ ఉంది. ఏది కావాలో, ఏది వద్దో మీ సాయమూ కావాల్సిందే. పండుగ పూట కాబట్టి మనం ఎక్కడ కూర్చుని మాట్లాడుకున్నా ఎవరికీ అనుమానమే రాదు'. 'పండుగకు అందరూరండి.. మన టీమ్‌ను తీసుకురండి. అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. ఈ మూడు రోజులు ఓ ఇంట్లోనే మీ బస. అన్నీ అక్కడే. సీరియస్‌గా మాట్లాడుకోవాల్సినవి ఉన్నాయి పార్టీపరంగా కొన్ని అనుమానాలు తీర్చుకోవాలి' అంటూ గోదారి జిల్లా నేతలంతా ఇతర ప్రాంతాల్లో వున్న తమ రాజకీయ మిత్రులు, బంధువులందరికీ వారం క్రితమే ఆహ్వానాలు పంపించారు. కాబట్టి ఈ ఏడాది పందేల్లో రాజకీయ సందడి మరింతగా కనిపించనుంది.

- మాటామంతీ, వ్యూహ ప్రతివ్యూహాలు అక్కడే
- ఆర్థికపరమైన అంశాల చుట్టూనే ఎత్తుగడలు
- సామాజిక వర్గాల వారీగా ఎత్తులు, పైఎత్తులు
- తెలంగాణ, జిల్లాల నుంచి ముఖ్యుల రాక



(ఏలూరు-ఆంధ్రజ్యోతి ప్రతినిధి) :

సంక్రాంతి పండుగ వచ్చిందంటే మర్యాదలకు, కోడి పందేలకు గోదావరి జిల్లాలు పెట్టింది పేరు. కోడి పందేల్లో కోట్ల రూపాయలు చేతులు మారుతాయి. గుండాట విచ్చలవిడిగా సాగుతుంది. ఇంకోవైపు మందు ఏరులై పారుతుంది. ఇదే తరుణంలో రాజకీయ నేతలంతా తమ తోటి, అనుకూల రాజకీయ బంధువులందరినీ గోదావరి జిల్లాలకు ఆహ్వానం పలకడం ఆనవాయితీ. ఈసారి ఈ పిలుపులో 'ఆర్థిక' వేట ఉంది. నిన్న మొన్నటి వరకు పందేల్లో 'రిలాక్స్' కోసం వచ్చే బంధువులంతా ఈసారి కాస్త ఎన్నికల టేస్ట్ చూడబోతున్నారు. ఎన్నికలకు పట్టుమని వంద రోజులు గడువులేదు. అంతా సర్దుబాట్లు. ఆలస్యం చేస్తే అంతే సంగతి అనే విషయం రాజకీయ వర్గాలకు బోధపడింది. రాబోయే ఎన్నికలు అత్యంత ఖరీదైనవి కూడా. ప్రధాన పక్షాల నుంచి పోటీ చేయాలనుకుంటున్న వారంతా తమ ఆర్థిక 'బరువు'పై తంటాలు పడుతున్నారు. ఆయా పార్టీల అధినాయకత్వాలు.. మీరెంత భరిస్తారు, అకౌంట్ సిద్ధంగా ఉందా, అనుకున్న పెట్టుబడి ఉంటేనే వ్యవహారం లేదంటే.. అంటూ సంకేతాలు ఇచ్చేశారు. వచ్చే ఎన్నికల్లో ఒక్కో నియోజకవర్గంలో ఒక్కో అభ్యర్థి ఎన్నికల పెట్టు బడి దాదాపు రూ.30 కోట్లు దాటబోతుంది. దీంతో ఆశావహులంతా డబ్బు వేటలో పడ్డారు. ఈ కారణంగానే ఇప్పటికే కాస్త హంగు, ఆర్భాటం ఉన్న తమ మిత్రులతో చర్చించి ఎన్నికల 'సర్దుబాటు'కు వీలైనంత మేర సాయం చేయాలని అభ్యర్థించారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో తమకు తాముగా ఫైట్ చేయాల్సిన పరిస్థితులు ఉన్నందున ఎవరికి వారు ప్రయత్నాలను ముమ్మరం చేశారు. దీనికి సంక్రాంతిని వేదికగా ఎంచుకున్నారు. పండుగకు రావాల్సిందిగా పదేపదే ఆర్థికస్తోమత ఉన్న, అంగ బలం ఉన్న ఇరుగు పొరుగు ప్రాంతాల వారిని ఆహ్వానిస్తున్నారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఎమ్మెల్యేల్లో దాదాపు అర డజను మంది భీమవరం వచ్చేందుకు సిద్ధమవుతున్నారు. వీరుకాక హైదరాబాదు, బెంగళూరు, చెన్నై, ముంబై ప్రాంతాలకు చెందిన మరికొందరు ఆర్థిక స్తోమత కలిగిన వారు మరికొందరు రాబోతున్నారు.

కోడి పందేల బరిలో విచ్చలవిడిగా తిరిగితే పది మందికి తెలియడం ఇష్టంలేని వారంతా తమకు అనువైన 'డెన్' సమకూర్చాల్సిందిగా కబురు పంపారు. ఇంతకుముందు చెరువుగట్ల మీద, గెస్ట్‌హౌస్‌లు, ప్రధాన హోటల్ రూమ్‌లలో మాటామంతీ పంచుకునే వారంతా దానిని మార్చి ఇప్పుడు 'సొంతింటి' వైపు మళ్లారు. పండుగ మూడు రోజులు ఆ ఇంట్లోనే అంతా. ఇంట్లో వాళ్ళందరినీ పుట్టిళ్లకు పంపేసి కొన్ని ప్రత్యేక ఇళ్లను సిద్ధం చేయిస్తున్నట్టు సమాచారం. వారి వాహనాలన్నీ వేరేచోట పార్కింగ్ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇంత గుట్టెందుకని ఎవరైనా ప్రశ్నిస్తే.. అసలే పరిస్థితులు బాగోలేదుకదా తమకు సాయం చేస్తున్నారని వచ్చి అవతలి వాళ్లపై ఇంకేమైనా చేయొచ్చు. అందుకే గుట్టుగా లాగించేస్తే వాళ్ల పని అయిపోతుంది, మా పని పూర్తవుతుందని తమ ముఖ్యులకు చెబుతున్నారు. గతంలో ఆక్వాలో ఆరితేరిన దిగ్గజాలే ఎన్నికల పెట్టుబడిపెట్టేవి. ఇప్పుడు ఆక్వా పరిస్థితులు అంతంతగా మారడంతో అందరి దృష్టి ఎన్నికల పెట్టుబడి పెట్టే 'పెద్ద'ల వైపు మళ్లింది. ఏలూరు, భీమవరం, జంగారెడ్డిగూడెం, నరసాపురం, భీమవరం, తాడేపల్లిగూడెం, కైకలూరు, తణుకువంటి ప్రాంతాలన్నింటిలోనూ ఎక్కడ కోడి పందేల బరులకు అనుమతి ఇవ్వాలనే దానిపై అధికార పక్షంలోనే మల్లగుల్లాలు పడుతున్నారు. చివరి క్షణంలో కోడి పందేల రాబడి పోగొట్టుకోవడానికి వైసీపీ నేతలెవరూ సిద్ధంగా లేరు. ఎప్పటిలాగే అధినాయకత్వాన్ని ఒప్పించి మూడు రోజుల పండుగకు అలవోకగా సిద్ధమైపోతున్నారు. పెట్టుబడి కోసం తాపత్రయపడే వారిలో వైసీపీ అనుకూలురు ఉండడం మరో విశేషం.

మావుళ్ళమ్మ ఉత్సవాలు ప్రారంభం





భీమవరం టౌన్, జనవరి 13 : భీమవరం శ్రీమావుళ్ళమ్మ 60వ వార్షిక జాతర మహోత్సవాలు నీరుల్లి కూరగాయ పండ్ల వర్తక సంఘం, ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలోశనివారం ప్రారంభమయ్యాయి. ఉదయం రామాయణం గోవిందరావు, వెంకటేశ్వరీ దంపతులు కలశస్థాపనతో అమ్మ వారికి కుంకుమ పూజలతో ప్రారంభించారు. మధ్యాహ్నం హంస వాహనంలో అమ్మ వారి ఉత్సవమూర్తిని ఉంచారు. ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌తో ఆలయ ప్రధానార్చకుడు మద్దిరాల మల్లి కార్జునశర్మ పూజలు చేయించి హారతులు ఇప్పించి గ్రామోత్సవం నిర్వహించారు. సాయంత్రానికి ఆలయానికి చేరుకుంది. కొటికలపూడి గోవిందరావు కళా వేదికపై ఉత్సవాలను మునిసిపల్ కమిషనర్ ఎం.శ్యామలచే ప్రారంభించారు. నీరుల్లి కూరగాయ పండ్ల వర్తక సంఘం, ఉత్సవ కమిటీ సభ్యులు ఏడుకొండలు, గోవిందరావు, కొప్పుల సత్యనారాయణ(సత్తిబాబు) తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వాన్ని దించుతాం

- ఎంపీ రఘురామకృష్ణరాజు

భీమవరం, జనవరి 13 : వైసీపీ ప్రభుత్వాన్ని దించటమే తన భవిష్యత్తు కార్యాచరణ అని నరసాపురం ఎంపీ రఘురామకృష్ణరాజు అన్నారు. శనివారం రాత్రి ఇంటికి చేరుకున్న ఆయన అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని ప్రధాని మోదీ ప్రారంభించినప్పుడు రావడానికి ఎంతో ప్రయత్నం చేశా. ప్రొటోకాల్‌లో తన పేరు లేకుండా తొలగించారు. మూడు సంవత్సరాల 11 నెలల తర్వాత నా నియోజకవర్గ ప్రజల కోసం భీమవరం వచ్చాను. నియోజకవర్గం దారి పొడవునా ఘన స్వాగతం పలికారు. నేను ఊహించిన దానికంటే వంద రెట్లు ఆనందం ప్రజల్లో కనిపించింది. కేవలం ప్రజల తరఫున మంచి మాట్లాడినందుకే నాకు శిక్ష వేశారు. ప్రభుత్వం నన్ను అరెస్ట్ చేసే తెలివి తక్కువ పనిచేస్తారని అనుకోవడం లేదు. ఇంత కాలం సొంత గడ్డకు రాలేకపోయినా ఇక్కడ ప్రజల జ్ఞాపకాలతోనే ఉన్నాను. ఈ ప్రాంత అభివృద్ధికి, సంక్షేమానికి నిధులు ఇచ్చాను' అని తెలిపారు. ఘన స్వాగతం పలికిన తెలుగుదేశం, జనసేన నాయకులు, ఎమ్మెల్యే మంతెన రామరాజు, మాజీ ఎమ్మెల్యే శివరామరాజులకు కృతజ్ఞతలు చెప్పారు.

ఎంపీ రఘురామకు ఘన స్వాగతం

ఉండి/పాలకోడేరు/వీరవాసరం/పాలకొల్లు టౌన్, జనవరి 13: నాలుగేళ్ల తర్వాత తొలిసారిగా తన నియోజకవర్గంలో అడుగుపెట్టిన నరసాపురం ఎంపీ రఘురామకృష్ణరాజుకు టీడీపీ-జనసేన శ్రేణులతోపాటు ప్రజలు ఘన స్వాగతం పలికారు. శనివారం ఉండి ఎమ్మెల్యే మంతెన రామరాజు, మాజీ ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామరాజుతోపాటు పెద్దఎత్తున నాయకులు, అభిమానులు రాజమండ్రి ఎయిర్‌పోర్టుకు వెళ్లి ఆహ్వానించారు. ఆయనను పూలమాలలతో ముంచెత్తారు. రాజమండ్రి నుంచి భీమవరం వరకు కార్లు, బైక్‌లతో ర్యాలీగా సాగారు. పెనుగొండ మండలం దొంగరావిపాలెం నుంచి సిద్ధాంతం, రామన్నపాలెం, వడలి, పెనుగొండ మీదుగా జై రఘురామ, టీడీపీ, జనసేన నినాదాలతో తీసుకువచ్చారు. పాలకోడేరు మండలం శృంగవృక్షం శివారు ఆంజనేయస్వామి విగ్రహానికి ఎంపీతోపాటు శివరామరాజు పూజలు చేశారు. శృంగవృక్షం, పెన్నాడ, గొరగనమూడి, విస్సాకోడేరు గ్రామాల్లో నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పూలవర్షం కురిపించారు. వీరవాసరం బస్టాండ్ సెంటర్‌కు చేరిన జనసేన కార్యకర్తలు జెండాలతో హల్‌చల్ చేశారు. రఘురామకృష్ణరాజు రాగానే గజమాలతో సత్కరించారు. తూర్పుచెరువుగట్టున ఉన్న దివంగత నేత వంగవీటి మోహనరంగా విగ్రహానికి పూలమాలలు వేయించారు. ఎంపీని ఆహ్వానించేందుకు రాజమండ్రి ఎయిర్‌పోర్టుకు వంద కార్లతో ర్యాలీగా వెళ్లినట్లు టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి పొత్తూరి వెంకటేశ్వరరాజు తెలిపారు. రఘురామను ఆహ్వానించిన వారిలో ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు, టీడీపీ, జనసేన నాయకులు మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, వలవల బాబ్జి, పొత్తూరి రామరాజు, కొవ్వలి నాయుడు, బొలిశెట్టి శ్రీనివాస్, కోళ్ల నాగేశ్వరరావు, మెంటే పార్థసారథి, బొమ్మిడి నాయకర్, చేగొండి సూర్యప్రకాష్, యర్రగొప్పుల నాగరాజు, శిరిగినీడి రాజ్యలక్ష్మి, పెచ్చెట్టి బాబు తదితరులు స్వాగతం పలికారు. ఎంపీ వెంట ఆయన కుమారుడు భరత్ ఉన్నారు. అడుగడుగునా ఆయనకు అభిమానులు స్వాగతం పలకడంతో రాత్రి తొమ్మిదిన్న తర్వాత ఇంటికి చేరుకున్నారు.



ఎంపీ రఘురామకు గజమాల, చిత్రంలో ఎమ్మెల్యేలు నిమ్మల, మంతెన



ఎంపీ రఘురామకు అభినందనలు తెలుపుతున్న మాజీ ఎమ్మెల్యే శివ

ఏటిగట్టు కోత పూడ్చివేత

- నరసాపురం ఎమ్మెల్యే రాజీనామా చేయాలి : బండారు
- పనులపై విచారణ చేయించాలి : పొత్తూరి, కొవ్వలి
- ఎలాంటి అవినీతి జరగలేదు : ముదునూరి

నరసాపురం, జనవరి 13 : కొట్టుకుపోయిన ఏటిగట్టు మరమ్మతు పనులు ప్రారంభించారు. కోతకు గురైన ప్రాంతంలో శనివారం రాత్రి నుంచి ఎక్స్‌కవేటర్ సాయంతో రాళ్లను లోపలకు వేసి పూడుస్తున్నారు. శుక్రవారం పొన్నపల్లి వద్ద చేపట్టిన ఏటిగట్టు పనుల్లో 50 మీటర్ల మేర గట్టు కొట్టుకుపోయింది. దీంతో మిగిలిన గట్టు కోతకు గురై అవకాశం ఉండటంతో ఆ ప్రాంతంలో రాళ్లు వేసి గట్టును పటిష్టం చేసే పనులు చేపట్టారు. ఏటిగట్టు శాఖ డీఈ, ఏఈలు పనులను పర్యవేక్షిస్తున్నారు. గట్టుపైకి ఎవరిని వెళ్లకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటుచేశారు. పొన్నపల్లి ఏటిగట్టు కొట్టుకుపోవడానికి నాసిరకం పనులే కారణమని, దీనికి బాధ్యులైన కాంట్రాక్టు, అధికారులపై చర్యలు తీసుకోవాలని టీడీపీ ఇన్‌చార్జ్ పొత్తూరి రామరాజు, కొవ్వలి నాయుడు డిమాండ్ చేశారు. శనివారం కోతకు గురైన ఏటిగట్టును పరిశీలించారు. ఏటిగట్టుల శాఖ అధికారులతో మాట్లాడే ప్రయత్నం చేయగా వారు వెంటనే రాకపోవడంతో గట్టుపై బైఠాయించి ఆందోళన చేశారు. వారు మాట్లాడుతూ పనులకు వినియోగించిన రాళ్లు ప్రభుత్వ సర్టిపై చేసిన క్వారీవి కావన్నారు. ఈ కారణంగానే చేపట్టిన పనులు నీటిపాలయ్యాయన్నారు. వైసీపీ అవినీతికి ఏటిగట్టే పనులే నిదర్శమన్నారు. దీనిపై విచారణ చేయించాలని డిమాండ్ చేశారు. 'నాలుగున్నరేళ్లలో నరసాపురం అభివృద్ధికన్నా.. ఎమ్మెల్యే ముదునూరి ప్రసాద రాజు అవినీతే ఎక్కువ. గత ప్రభుత్వం తిరస్కరించిన క్వారీ నుంచి రాళ్లు తీసుకొచ్చి పనులు చేపట్టారు. అధికారులపై ఒత్తిడి తెచ్చి ఈ రాళ్లు వాడించారు. దీనివల్లే వరద రాకున్నా, చేసిన పనులు గోదావరిలో కలిసిపోయాయి. రూ.26 కోట్లతో చేపట్టే ఈ పనులకు ఎమ్మెల్యేనే బినామీ కాంట్రాక్టర్. ఏటిగట్టు కొట్టుకు పోవడానికి నైతిక బాధ్యత వహించి ఎమ్మెల్యే ముదునూరి రాజీనామా చేయాలి. కారకులైన అధికారులపై చర్యలు తీసుకోవాలి' అని బండారు మాధవనాయుడు డిమాండ్ చేశారు. శనివారం ఆయన నివాసంలో విలేకర్లతో మాట్లాడుతూ ఈ నెల 20లోపు ఎమ్మెల్యే స్పందించకపోతే 21 నుంచి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఏటిగట్టు పనుల్లో ఎలాంటి అవినీతి జరగలేదని చీఫ్ విఫ్ ముదునూరి ప్రసాదరాజు స్పష్టం చేశారు. శనివారం ఏటిగట్టు పనులను ఆయన పరిశీలించి విలేకర్లతో మాట్లాడారు. విపక్షాలు చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదు. సర్టిపై చేసిన క్వారీ రాళ్ళనే వాడుతున్నాం. గతంలో ఏటిగట్టు 11 మీటర్లు మాత్రమే ఉండేది. దానిని 48 మీటర్ల వెడల్పు పెంచాం. నది లోపల 60 అడుగుల నుంచి రాళ్లు వేసి గట్టును పటిష్ఠ పరుస్తున్నాం. లోతైన ప్రాంతంలో రాళ్లు వేయడం వల్ల ఇలా కొట్టుకుపోవడం సహజం. తిరిగి రాళ్లు వేస్తూ స్థిరపడి అడుగుభాగం గట్టిపడే వరకు ఇలాంటి పరిస్థితులే ఉంటాయి. దీనికి ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు' అని స్పష్టం చేశారు. ఛైర్‌పర్సన్ వెంకటరమణ, ఏటిగట్టు శాఖ ఏఈ సుబ్బారావు, తహసీల్దార్ ఫాజిల్ తదితరులు పాల్గొన్నారు.



కోతకు గురైన ప్రాంతంలో రాళ్లు వేస్తున్న ఎక్స్‌కవేటర్





విలేకరులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే మాధవ్, ధర్నా చేస్తున్న పొత్తూరి రామరాజు, కొవ్వలి నాయుడు

పవన్ కల్యాణ్‌తో జోగయ్య భేటీ

పాలకొల్లు, జనవరి 13 : జనసేన నేత పవన్ కల్యాణ్‌ను మంగళగిరి పార్టీ కార్యాలయంలో మాజీ ఎంపీ, రాష్ట్ర కాపు సంక్షేమ సేన అధ్యక్షుడు చేగొండి హరిరామజోగయ్య కలిశారు. సుమారు 2 గంటలసేపు వివిధ అంశాలపై చర్చ జరిగినట్లు జోగయ్య శనివారం ఒక పత్రికా ప్రకటనను విడుదల చేశారు. 2019 ఎన్నికల్లో జనసేన అభ్యర్థులు దక్కించుకున్న ఓట్లు ప్రాతిపదికన 2024లో జనసేన అభ్యర్థులు పోటీ పెట్టవలసియున్న నియోజకవర్గాలు 40 నుంచి 60 వరకూ ఉండాలని ఆయనకు చెప్పినప్పటికీ పేర్కొన్నారు. 40 సీట్లు తగ్గకుండా జనసేన తీసుకోవాలని చెప్పారు. ఇక అధికారం పంపిణీ విషయంలో పవన్ కల్యాణ్‌ను ముఖ్యమంత్రిగా చూడాలనే జనసైనికుల ఆకాంక్షను వివరించినట్లు పేర్కొన్నారు. పవన్ పోటీకి దిగవలసిన నియోజకవర్గాల ఎంపికను సూచిస్తూ నరసాపురం, భీమవరం, తాడేపల్లిగూడెం ఈ మూడింటిని ఆయన దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ప్రతిపక్షాల ఓట్లు చీలకుండా చేసే ప్రతిపాదనలో భాగంగా బీజేపీని టీడీపీ-జనసేన కూటమిలో భాగస్వామిగా చేయడం, దానిపై చర్చించగా చేరే అవకాశం మెండుగా ఉందని పవన్ సమాధానం చెప్పినట్లు తెలిపారు.



పెనుమంట్రలో భోగి మంటలు వేసి.. జీవో కాపీలను దహనం చేస్తున్న అంగన్‌వాడీలు.. లోపలి పేజీలో..

సంక్రాంతి సంబరాలు







తాడేపల్లిగూడెం శశి ఇంజనీరింగ్ కళాశాలలో రంగవల్లులు... ఆకివీడులో టీడీపీ-జనసేన ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు.. పెంటపాడులో భోగి మంటలు వెలిగిస్తున్న మంత్రి కొట్టు సత్యనారాయణ.. ఎస్.కొండేపాడులో ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందిస్తున్న జనసేన ఇన్‌చార్జి పచ్చమట్ల ధర్మరాజు.. కాళ్ళలో భోగి మంటలకు సిద్ధం చేసిన కట్టెలు

రారండోయ్.. సంక్రాంతి వేడుక చేద్దాం

సంక్రాంతి సంబరాలకు ఊరూవాడా సిద్ధమయ్యాయి. ఒక పక్క కోడి పందేలు, జూదాలకు సిద్ధమవుతుండగా మరో పక్క సంప్రదాయ బద్ధంగా భోగి, సంక్రాంతి, కనుమ పండుగ జరుపుకోవడానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. జిల్లాలో అనేక ప్రాంతాల్లో పండుగ ఏర్పాట్లు చేసుకున్నారు. దూరపు ప్రాంతా ల నుంచి ఇప్పటికే ప్రజలు సొంతూళ్ళ కు చేరుకున్నారు. పలు రకాల పిండి వంటకాలు, ముగ్గుల పోటీలు, వినోదాన్నందించేందుకు సినీ సంగీ త విభావరులు, మ్యాజిక్ షోలతో పాటూ వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించేందుకు పెద్ద ఎత్తున నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు.

ప్రతి ఇంట సిరులు వెల్లివిరియాలి

కలెక్టర్ సంక్రాంతి శుభాకాంక్షలు



భీమవరం, జనవరి 13: జిల్లా ప్రజలకు కలెక్టర్ పి.ప్రశాంతి శనివారం నాడు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే పండుగ సంక్రాంతి అని పేర్కొన్నారు. ఇది పల్లెల పండుగ, రైతుల పండుగ, మన పాడిపంటల పండుగగా సంక్రాంతి నిలుస్తుందన్నారు. తమ స్వగ్రామాలకు తిరిగి వెళ్ళి, తమ కుటుంబ, సాంస్కృతిక మూలాలకు విలువనిచ్చే పెద్ద పండుగ సంక్రాంతి అని, భోగి మంటలు, రంగ వల్లులు, హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల ఆటలు, గాలి పటాల సందళ్ళు, రైతు లోగిళ్ళలో ధాన్యం రాసులు, పిండి వంటలు, బంధు మిత్రుల సందళ్ళతో కనువిందు చేసే మనందరి పండుగ సంక్రాంతి అన్నారు. సంక్రాంతి పండుగతో జిల్లాలోని ప్రతి ఇంటిలో సిరులు వెల్లివిరియాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

బ్యాడ్మింటన్ విజేతలు వీరే..

భీమవరం అర్బన్, జనవరి 13: సంక్రాంతిని పురస్కరించుకుని సర్వోదయ మండలి ఆధ్వర్యంలో గాంధీ కస్తూరిబా ప్రాంగణంలో శనివారం బాలలకు బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో విజేతలుగా కార్తికేయ, అకిల్, పీ స్వాతిక్, అఖిల్ నిలిచారు.

కాళ్ళకూరులో వాటర్ ప్లాంట్ ప్రారంభం



కాళ్ళకూరులో వాటర్ ప్లాంట్ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రామరాజు

కాళ్ళ, జనవరి 13 : కాళ్ళకూరులో ఉచిత ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఎమ్మెల్యే మంతెన రామరాజు శనివారం ప్రారంభించారు. ఉచిత మంచినీరు అందించేందుకు ముందుకు వచ్చిన అడ్డాల వారి కుటుంబాన్ని ఎమ్మెల్యే రామరాజు అభినందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అడ్డాల శివరామరాజు, మంతెన పెద నరసింహరాజు, అడ్డాల సుబ్బరాజు, అడ్డాల వెంకట్రాజు, సాదు శ్రీను, ఉపసర్పంచ్ నడింపల్లి ప్రదీప్‌రాజు పాల్గొన్నారు.

నేటి నుంచి డీవైఎఫ్ఐ క్రీడలు



క్రీడలకు ప్రాంగణాన్ని సిద్ధం చేస్తున్న దృశ్యం

ఆకివీడు, జనవరి 13: సంక్రాంతి పండుగ రోజుల్లో యువత చెడు వ్యసనాల వైపు మరలకుండా డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో యువజనోత్సవాలు నిర్వహించడం ప్రతీఏడాది ఆనవాయితీగా వస్తోంది. 34 ఏళ్ళ నుంచి రాష్ట్ర స్థాయి చెడుగుడు, మహిళల వాలీబాల్, ఈ ఏడాది బాడీ బిల్డింగ్ పోటీలు నిర్వహిస్తున్నారు. పోటీలకు రాష్ట్ర వ్యాప్తంగా 600 పై బడి హాజరవుతారు. ఆదివారం నుంచి పోటీలు ప్రారంభమవుతున్నాయి.

ఆస్పత్రి భవనం ప్రారంభం

ఆచంట, జనవరి 13: ఆచంటలో కమ్యూనిటీ సెంటర్‌లో 30 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రంలో నాబార్డు నిధులు రూ. 82 లక్షలతో నిర్మించిన అత్యవసర విభాగం భవనాన్ని శనివారం ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాధరాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి పి. సూర్యనారాయణ, సర్పంచ్ కోట సరోజిని, ఆసుపత్రి సూపరిండెంట్ శివ రంజని పాల్గొన్నారు.

గ్రామాల్లో వికసిత భారత్ సంకల్ప యాత్ర

ఆచంట, జనవరి 13: వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా శనివారం కోడేరు, భీమలాపురంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో నాగ సుబ్బారావు, కోడేరు ఉపసర్పంచ్ గణేషుల సత్తిబాబు, పొదల సుమన్ పాల్గొన్నారు.


టీడీపీలో చేరిక



మాజీ మంత్రి పితాని సమక్షంలో టీడీపీలో చేరిన వడ్రంగి సంఘం సభ్యులు

పెనుగొండ, జనవరి 13: పెనుగొండకు చెందిన శ్రీ వాసవి వడ్రంగి సంఘం వారు పెనుగొండలో మాజీ మంత్రి పితాని సత్యనారాయణ సమక్షంలో సంఘం సభ్యులు అప్పలాచారి ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు.

రోటరీ క్లబ్ ఆర్థిక సాయం



పాలకొల్లు రూరల్, జనవరి 13: కొంతకాలంగా పాలకొల్లుకు చెందిన సుంకర రవి సుభాష్ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ భీమవరం ఆసుపత్రిలో వైద్యం చేయించుకుంటున్నాడు. వీరి ఆర్థిక పరిస్థితి దృష్టిలో పెట్టుకుని పాలకొల్లు రోటరీ క్లబ్ వైద్యం నిమిత్తం రూ.26వేలు సాయం శనివారం ఆయన కుటుంబ సభ్యులకు అందచేశారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు పెనుమాక రామ్మోహన్‌రావు, కార్యదర్శి రావాడ సతీష్, ట్రెజరర్ ముత్యాల ప్రదీప్, మద్దాల రాంప్రసాదు, ముత్యాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయం: కొట్టు

పెంటపాడు, జనవరి 13: ప్రజా సంక్షేమమే వైసీపీ ధ్యేయమని డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ అన్నారు. శుక్రవారం పెంటపాడులో సచివాలయం, రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం వెలమ యువజన సంఘం ఏర్పాటు చేసిన సంక్రాంతి సంబరాలలో పాల్గొన్నారు. అనంతరం గ్రామంలో పాదయాత్ర నిర్వహించారు. ఎంపీపీ దాసరి హైమవతి, సర్పంచ్ తాడేపల్లి సూర్యకళ, వ్యవసాయ సలహా కమిటీ జిల్లా, మండల చైర్మన్లు కైగాల శ్రీనివాస్, కట్టుబోయిన కృష్ణప్రసాద్, ఎంపీటీసీలు రెడ్డి సూరిబాబు, దేవాబత్తుల నాగమణి తదితరులు పాల్గొన్నారు.

రైతులకు పశు దాణా బేసిన్‌లు అందజేత

పెనుగొండ, జనవరి 13: విశాఖ డెయిరీ సబ్సిడిపై అందించే రైతు బీమా, పశుదాణా, మందులు, వైద్య సేవలను సద్వినియోగించుకోవాలని విశాఖ డెయిజురీ ఆచంట ఏరియా పర్యవేక్షణాధికారి కె.పరమేశ్వరరావు అన్నారు. శనివారం ములపర్రు, నడిపూడి గ్రామాల్లో 120 మంది రైతులకు పశువులకు సంబంధించిన దాణా బేసిన్‌లు పంపిణీ చేశారు. అదేవిధంగా ములపర్రులో ఇటీవల మృతి చెందిన రైతు గొల్లపల్లి సీతా మహాలక్ష్మి బీమా సొమ్ము లక్ష రూపాయలు నామిని అయిన భర్త గొల్లపల్లి వెంకటేశ్వరరావుకు అందజేశారు ఈ కార్యక్రమంలో పశు వైద్య సహాయకులు పి. సత్యనారాయణ, ఎస్. నాగేంద్ర చౌదరి, వి. సుధాకర్ చౌదరి, పాలకవర్గ సభ్యులు , రైతులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన

పెనుగొండ, జనవరి 13: వికసిత భారత్ సంకల్ప యాత్రను శనివారం పెనుగొండ పంచాయతీలో సర్పంచ్ నక్కా శ్యామలా సోని శాస్త్రి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు నార్ని తాతాజీ, బీజేపీ మండల అధ్యక్షుడు దొడ్డిపట్ల నాగూర్, కర్రి ప్రసాద్ రెడ్డి, పొన్నాడ సురేంద్ర, ఎంపీడీవో శ్రీనివాస దొర, విస్తరణ అధికారి సీహెచ్ ఎస్. వెంకటరెడ్డి పాల్గొన్నారు.

కోడి పందేలకు రంగం సిద్ధం




ఆకివీడు, చినపుల్లేరుల్లో కోడి పందేల బరులను దున్నిస్తున్న పోలీసులు

ఆకివీడు, జనవరి 13: కోడి పందేలకు రంగం సిద్ధమైంది. కొన్నిచోట్ల ముందుగానే బరులు సిద్ధం చేసుకొని వాటిని బరకాలతో కప్పేసి అనుమానం రాకుండా వాటి పక్కనే మహిళలతో ఆటల పోటీలు నిర్వహిస్తున్నారు. చిన్న చిన్న నేతల బరులు దగ్గర టెంట్‌లు తొలగించి, ట్రాక్టర్లతో దున్నించడం చేస్తున్నారు. పోలీసులు అలా వెళ్ళగానే వాళ్ళు మరలా బరులు సిద్ధం చేసుకుంటున్నారు. పండుగ నేపథ్యంలో జాతీయ రహదారిపై ట్రాఫిక్ నిలిచిపోతున్నది.

ఆచంట/యలమంచిలి/కాళ్ళ/ఉండి / పెంటపాడు/మొగల్తూరు, జనవరి 13: సంక్రాంతి పండుగగను పురస్కరించుకుని ప్రతీ ఏటా మూడు రోజులు పాటు పోలీసులు ఎన్ని ఆంక్షలు పెట్టినా నిర్వహకులు మాత్రం యథావిధిగానే కోడిపందాలు, గుండాటలు నిర్వహిస్తూనే ఉన్నారు. అయితే నేటికి ఇంకా అనుమతులు రాకపోవడంతో నిర్వహకులు మాత్ర భోగి రోజున అనుమతులు వస్తాయనే ఆశతో ఎదురు చూస్తున్నారు. నియోజకవర్గంలో పెద్ద ఎత్తున బరులు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. యలమంచిలి మండలంలో కోడిపందేలు, గుండాట నిర్వహించేందుకు శనివారం రాత్రి బరులు ఏర్పాటు చేస్తున్నారు. కాళ్ళ మండలంలోని సీసలి, పెదఅమిరం, మాలవానితిప్ప, కాళ్ళ, తదితర గ్రామాల్లో కోడిపందేలు వేసేందుకు బరులు సిద్ధం చేస్తున్నారు. చినపుల్లేరులో కోడిపందేలు బరులకు సిద్ధం చేసిన బరులను రూరల్ సీఐ సత్యనారాయణ ట్రాక్టరు సాయంతో దున్నించారు. పెంటపాడు మండలం అలంపురంలో జాతీయ రహదారి పక్కన కోడి పందేల నిర్వహణలకు బరి సిద్ధం చేస్తున్నారు. మొగల్తూరు మండలంలో 9 బరులు సిద్ధం చేసినట్టు తెలిసింది. పేరుపాలెం, కెపి పాలెం, ముత్యాలపల్లి, వారతిప్ప, కొత్తోట, కాళీపట్నం తదితర గ్రామాల్లో పందేలకు బరులు సిద్ధం చేశారు. తణుకు సమీపంలోని గ్రామాల్లో కూడా బరులు సిద్ధం చేశారు.



నిర్వాహకులతో క్రికెట్ విజేతలు

ముగిసిన క్రికెట్ పోటీలు

భీమవరం టౌన్, జనవరి 13 : భీమవరం రీ యూనియన్ క్రికెట్ మ్యాచ్‌లు డీఎన్ఆర్ కాలేజీ గ్రౌండ్స్‌లో శనివారంతో ఘనంగా ముగిశాయి శనివారంనాడు జరిగిన ఫైనల్ మ్యాచ్ మ్యాచ్‌లో భీమవరం గ్రీన్స్‌జట్టుపై భీమవరం బ్లూస్ జట్టు విజయం సాధించింది. ముగింపు సభలో కళాశాల సెక్రటరీ గాదిరాజు బాబు, బీజేపీ నాయకులు పాకా వెంకట సత్యనారాయణ, ద్రోణాచార్య అవార్డు గ్రహీత గంగోలి ప్రసాద్, మాజీ రంజీ క్రీడాకారులు మంగేష్, శివరామరాజు పాల్గొన్నారు.

కోడి పందేలు నివారించాలని ఫిర్యాదు

పాలకోడేరు, జనవరి 13 : గొల్లలకోడేరులో కోడిపందేలు, జూద క్రీడలు నిర్వహించకుండా చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ రవిప్రకాశ్, పాలకోడేరు పోలీసులకు సర్పంచ్ కుక్కల లక్ష్మీ ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కోడిపందేలు, జూద క్రీడల వల్ల ఎన్నో పేద కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

సీసీ రహదారులకు శంకుస్థాపన



కె.పెంటపాడులో సీసీ రహదారికి శంకుస్థాపన చేస్తున్న సర్పంచ్ సత్యనారాయణ

పెంటపాడు, జనవరి 13: కే.పెంటపాడులో సీసీ రహదారులకు శనివారం సర్పంచ్ పీతల సత్యనారాయణ శంకుస్థాపన చేశారు. ఇటీవల గ్రామంలో గడపగడపకు వైసీపీలో డిప్యూటీ సీఎం సీసీ రహదారుల నిమిత్తం రూ. 20 లక్షలు మంజూరు చేశారని వాటితో గ్రామంలో నాలుగు రహదారులు వేస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు. వార్డు సభ్యుడు బొమ్మినాయుడు, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు గంధం సతీష్, పెంట్లమ్మ ఆలయ కమిటీ చైర్మన్ పంతం శేఖర్, కాకి చిన్ని, కాకి ధర్మారావు, గంధం సూర్యనారాయణ, జొన్నాడ హనుమాన్, కార్యదర్శి గాయత్రి పాల్గొన్నారు.

లోకేశ్‌ను కలసిన ఆరిమిల్లి



తణుకు, జనవరి 13: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్‌ను ఉండవల్లిలోని ఆయన నివాసంలో మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ కలసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికల దృష్ట్యా నియోజకవర్గ పరిస్థితులపై సమీక్షించినట్లు ఆరిమిల్లి తెలిపారు. ఎన్నికల్లో ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని లోకేశ్ సూచించినట్లు తెలిపారు.

ఇరగవరంలో టీడీపీ కార్యాలయం ప్రారంభం

ఇరగవరం, జనవరి 13 : తెలుగుదేశం, జనసేన భారీ మెజార్టీ సాధించే దిశగా ప్రతి కార్యకర్త దీక్షతో పని చేయాలని మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. శనివారం ఇరగవరంలో పార్టీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. పార్టీ మండల అధ్యక్షుడు గోపిశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో ఇరగవరం, ఓగిడి గ్రామాల నుంచి పలువురు టీడీపీలో చేరగా వారికి ఆరిమిల్లి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

రూరల్ సీఐగా నాగేశ్వరరావు బాధ్యతల స్వీకారం



తణుకు, జనవరి 13: తణుకు రూరల్ సీఐగా జీవీవీ నాగేశ్వరరావు బాధ్యతలు స్వీకరించారు. ఈయన పెనుగొండ సీఐగా పనిచేస్తూ బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఇక్కడ పనిచేసిన ఆంజనేయులు రావులపాలెం బదిలీపై వెళ్ళారు. ఈ సందర్భంగా సర్కిల్‌లోని పలువురు అధికారులు, సిబ్బంది ఆయనను కలసి అభినందించారు.

శ్రీవాసవి నివాస్ భవనం ప్రారంభం



భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు

పెనుగొండ, జనవరి 13: నగరేశ్వర మహిషాసుర మర్దని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ ఆవరణంలో రూ. కోటి 20 లక్షలతో నిర్మించిన శ్రీ వాసవి నివాస్ భవనాన్ని ఎమ్మెల్యే శ్రీరంగనాథరాజు ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ పూతినీడి వెంకటేశ్వరరావు, జడ్పీటీసీ పోడూరి గోవర్ధన పాల్గొన్నారు.

కొవ్వలి ట్రస్టు సాయం

నరసాపురం టౌన్,జనవరి 13: కొవ్వలి ట్రస్టు తరుపున ఆర్థిక స్తోమతలేని రాజోలు నర్సింహమూర్తికి బార్బర్ షాపును అందించారు. దీన్ని శనివారం ట్రస్టు చైర్మన్ కొవ్వలినాయుడు షాపును ప్రారంభించారు. పట్నాల జగన్, సంకు భాస్కర్, విజయలక్ష్మి, మల్లాడి మూర్తి, బర్రెమురళి పాల్గొన్నారు.

బీసీలలో చైతన్యం కోసమే జయహో బీసీ



వీరవాసరం, జనవరి 13: బీసీలకు జరిగిన అన్యాయాలపై వారిలో చైతన్యం కల్పించేందుకు జయహో బీసీ కార్యక్రమాన్ని టీడీపీ నిర్వహిస్తుందని జిల్లా కన్వీనర్ తోట సీతారామలక్ష్మి, జిల్లా బీసీసెల్ అధ్యక్షుడు కర్నేని గౌడు నాయుడు తదితరులు పేర్కొన్నారు. శనివారం వీరవాసరంలో జయహో బీసీ చైతన్య కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల బీసీ సంఘ అధ్యక్షుడు వీరవల్లి గణేష అధ్యక్షతన నిర్వహించిన సభలో పలువురు నాయకులు మాట్లాడారు. టీడీపీ బీసీ నేతలపై జగన్‌రెడ్డి ప్రభుత్వం ఎన్నో విధాలుగా వేధించి అక్రమ కేసులు పెట్టిందన్నారు. నేటి ప్రభుత్వం బీసీ కార్పొరేషన్‌ను నిర్వీర్యం చేసిందని ఆరోపించారు. ఈ సందర్భంగా టీడీపీ మేనిఫెస్టో కరపత్రాలు ఆవిష్కరించారు. ఎంపీపీ వీరవల్లి దుర్గాభవాని చంద్రశేఖర్ , మండలశాఖ అధ్యక్షుడు కొల్లేపర శ్రీనివాసరావు, వీరవల్లి శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

ఆక్రమణల తొలగింపునకు నోటీసుల జారీ

వీరవాసరం, జనవరి 13: నవుదూరు గ్రామ పంచాయతీ పరిధిలోని రహదారి మార్జిన్‌లో ఉన్న ఆక్రమణల తొలగింపునకు రెండవసారి ఆక్రమితదారులకు నోటీసులు జారీచేశారు. ఆర్ఎస్ నెంబరు 77, 86లోని స్థలం ఆక్రమణకు గురైందని ఈ ఆక్రమణలకు తొలగించాలని స్పందనలో ఆ ప్రాంతానికి చెందిన చింతపల్లి శ్రీకాంత్ ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదులతో పాటు న్యాయస్థానంలోనూ ఆక్రమణల తొలగింపు వ్యాజ్యంపై చర్యలు తీసుకోవాలని కూడా ఆదేశాలు ఉన్నాయి. ఈ ఆదేశాలపై రహదారులు భవనాలశాఖ అధికారులు, తహసీల్దార్ కార్యాలయ అధికారులు నివేదిక ఇచ్చి ఉన్నారు. ఈ నివేదికపై సుమారు 45రోజుల కిందటే నవుదూరు గ్రామ కార్యదర్శి ఆక్రమణదారులకు సంజాయిషీ నోటీసులు జారీచేశారు. వీటిపై ఆక్రమణదారులు ఎటువంటి సంజాయిషీ ఇవ్వకపోవటంతో మరొక అవకాశం ఇస్తూ రెండవ సంజాయిషీ నోటీసును జారీచేశారు.

రఘురామకు వలవల బాబ్జి స్వాగతం



తాడేపల్లిగూడెం అర్బన్, జనవరి 13: నర్సాపురం ఎంపీ కనుమూరి రఘురామకృష్ణ రాజు కు శనివారం టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వలవల బాబ్జి సిద్ధాంతంలో ఘనంగా స్వాగతం పలికారు. టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి గొర్రెల శ్రీధర్, పోతుల అన్నవరం, వాడపల్లి సుబ్బరాజు, ముత్యాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.





తణుకులో సజ్జల రామకృష్ణారెడ్డి చిత్రపటం దహనం చేస్తున్న అంగన్‌వాడీలు... తాడేపల్లిగూడెంలో చెవిలో పువ్వులు పెట్టుకుని నిరసన.. పాలకోడేరులో తాటాకులు చూపుతూ నిరసన

భోగి మంటల్లో షోకాజ్ నోటీసులు వేసి నిరసన

ఆకివీడు/భీమవరం అర్బన్/పాలకోడేరు/ఆచంట/పెనుగొండ/పెనుమంట్ర/వీరవాసరం/పెంటపాడు/తాడేపల్లిగూడెం రూరల్/తణుకు/మొగల్తూరు, జనవరి 13: ఆకివీడు, ఆచంట, పెనుగొండ, పెనుమంట్ర, మొగల్తూరులలో అంగన్‌వాడీలు భోగి మంటల్లో షోకాజ్ నోటీసులు, జీవో-2 పత్రాలు వేసి నిరసన తెలిపారు. భీమవరంలో చెవులు, కళ్ళు, నోరు ముసుకుని వినూత్నంగా నిరసన తెలిపారు. పాలకోడేరులో తాటాకులు చూపుతూ తాటాకు చప్పుళ్ళకు అంగన్‌వాడీలు బెదిరిలేది లేదని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు జీఎన్‌వి గోపాలన్ అన్నారు. అంగన్‌వాడీల దీక్షలో కూర్చొని వారికి మద్దతు తెలిపారు. వీరవాసరంలో సమ్మె కొనసాగింది. పెంటపాడులో మోకాళ్ళపై నిల్చొని నిరసన తెలిపారు. తాడేపల్లిగూడెంలో చెవిలో పువ్వులు పెట్టుకుని నిరసన తెలిపారు. తణుకులో అంగన్‌వాడీలు సజ్జల రామకృష్ణారెడ్డి చిత్రపటాలను దహనం చేశారు.

నేడు గుడవళ్ళమ్మ జాతర



మొగల్తూరు, జనవరి 13: రామన్నపాలెం పంచాయతీ పులపర్తివారితోటలో గుడవళ్ళమ్మ జాతర నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అమ్మవారి జాతర మహోత్సవాన్ని ప్రతీ ఏటా భోగి పండుగ రోజు రాత్రి నిర్వహించడం ఆనవాయితీ. ఆలయం వద్ద చలువ పందిరలు వేసి విద్యుత్‌దీపాలంకరణలు చేశారు.

వేడుకగా గోదాదేవి కల్యాణం



కొడమంచిలిలో గోదాదేవి కల్యాణం దృశ్యం

ఆచంట, జనవరి 13: ధనుర్మాసం పురస్కరించుకుని కొడమంచిలి వేంకటేశ్వర స్వామి ఆలయం వద్ద ఆదివారం గోదాదేవి కల్యాణం కన్నుల పండువగా నిర్వహించారు. ఆధ్యాత్మిక గురువు మానేపల్లి ఉమా రామలింగేశ్వర శర్మ ఆధ్వర్యంలో కల్యాణం నిర్వహించగా ఈ కార్యక్రమంలో అనేక మంది భక్తులు పాల్గొని కల్యాణం తిలకించారు.

మావుళ్ళమ్మకు బంగారం బహూకరణ



భీమవరం టౌన్, జనవరి 13 : హైదరాబాద్‌కు చెందిన సుందర మహతీ తరుపున శనివారం కుటుంబ సభ్యులు 14 గ్రాముల బంగారాన్ని మావుళ్ళమ్మ ఆలయానికి అందించారు. ఆలయానికి వచ్చిన దాతలు అమ్మవారిని దర్శించుకున్నారు. బంగారాన్ని ఆలయ ఈవో యర్రంశెట్టి భద్రాజీకి అందించారు. దేవస్థానం తరుపున శేషవస్త్రాన్ని, ప్రసాదాన్ని అందించారు.

బలుసులమ్మ ఆలయంలో ఖడ్గమాలార్చన



తాడేపల్లిగూడెం రూరల్, జనవరి 13: తాడేపల్లిగూడెంలోని బలుసులమ్మ ఆలయంలో ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో దుర్గా మల్లేశ్వరస్వామి ఖడ్గమాలార్చన శనివారం వైభవంగా సాగింది. దేవదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ పూజలు చేశారు. 500 జంటలు పూజల్లో పాల్గొన్నాయి.



పీచుపాలెంలో సమావేశమైన పూర్వ విద్యార్థులు

అపూర్వ సమ్మేళనం

నరసాపురం, జనవరి 13: పట్టణంలోని పీచుపాలెం మునిసిపల్ హైస్కూల్‌లో 1989 చదువుకున్న పూర్వ విద్యార్థులు కలుసుకున్నారు. శనివారం వీరంతా స్కూల్ ప్రాంగణంలో కలుసుకుని ఒకరినొకరూ పలకరించుకుని చిన్ననాటి జ్ఞాపకాలు నేమరేస్తుకున్నారు. దేశ, విదేశాల్లో స్థిరపడిన 30 మంది విద్యార్థులు హాజరయ్యారు. పాఠాలు నేర్పించిన ఉపాధ్యాయులు దీక్షితులు, బాపూజీ, రామకృష్ణలను సన్మానించారు. కౌన్సిలర్ సూర్యకుమారి, తిరుమాని సత్యనారాయణ, వెన్నా నరేష్, తాడి నాగేశ్వరరావు, కోట రజిత పాల్గొన్నారు.

104 వాహనం తనిఖీ

పెనుగొండ, జనవరి 13: పెనుగొండ సచివాలయం 1లో డివిజనల్ మేనేజర్ ఎంవీవీఎస్ మూర్తి శనివారం 104 వాహనాన్ని తనిఖీ చేశారు. వాహనంలో పరికరాలు, మందులు వాహన సిబ్బంది తదితర విషయాలు పరిశీలన చేశారు.

IN THE COURT OF THE DISTRICT JUDGE WESTGODAVARI (BHIMAVARAM)
E.P.97/2022 IN Arbitration Case No.5/2020

Between :
The Citizen Co-Operative Ltd., Having its office at 11-7-194 Huda Colony, Saroor Nagar, Hyderabad, Rep., by it General Manager..... DHR/Claimant
and
1. Chedalla Murali Krishna and Another ... JDR/Respondents

యీ దిగువ షెడ్యూలు దాఖలా 1వ JDR తాలూకు స్థిరాస్తిని పై నెంబరు డిక్రీ బాకీకి గాను ది.5.02.2024 సం॥రం తేదిని పై కోర్టు వారి ఎదుట ఉదయం 10.30 ని॥ల నుండి వేలం జరుపబడును. కావలసినవారు సదరు వేలంలో పాల్గొని వేలం పాట పాడుకోవలెను.

1వ JDR తాలూకు వేలం కావలసిన E.P. షెడ్యూలు దాఖలా ఆస్తి

121.00 sq.Yds, of House sit in R.S No. 58/12 of Balusumudi, Rayalam Village, Bhimavaram, Situated therein bearing the Door No.26-5-24, with eastern tiled house portion Bhimavaram Sub-Division,west Godavari District, within the following Boundaries : East : 4.5'(1.5 yard) width joint street-(52), South : Raja Veedhi (20.6'), West : Site and house site of Chedella Srinivasa Rao etc.,(53') , North: Site of Bokka Vishnu Murthy(21')
Be pleased to consider,
DHR Value : Rs.10,00,000-00
Court Amin Value : Rs.40,00,000-00
Sub-Registrar Value as per the valuation certificate Rs.16,27,000/-
K.V.SURYANARAYANA
M.V.V.SIVA SATYANARAYANA,
Advocate's for DHR Claimant BHIMAVARAM.
Cell:98494 04488, 9949345699

కెనరా బ్యాంక్ Canara Bank
ఆకివీడు (బ్రాంచ్ (2775)
1-12/1-4, సూర్య ప్లాజా, కత్తిపూడి పామర్రు రోడ్డు, ఆకివీడు-534235.

సెక్షన్ 13(4) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54, 2002) (ఇకమీదట "చట్టం" గా పిలవబడును) ప్రకారం కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 (12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి ఋణగ్రహీత: M/s సత్య సాయి మణికంఠ ఫ్రూట్స్, ప్రొప్రయిటర్: శ్రీ గాలిదేవర శ్రీను, డి.నెం. 16-59, డైలీ మార్కెట్, ఆకివీడు-534235, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్: శ్రీ గాలిదేవర శ్రీను, తండ్రి: సత్యనారాయణ, హెచ్.నెం. 4-48, గొల్ల వారి వీధి, ఆకివీడు-534235, హామీదారు: శ్రీమతి రమాదేవి గాలిదేవర, భర్త: గాలిదేవర శ్రీను, హెచ్.నెం. 4-48, గొల్ల వారి వీధి, ఆకివీడు-534235 వారిని నోటీసులో ఉదహరించబడిన బకాయిసొమ్ము రూ.7,34,333.55/- (అక్షరాల ఏడు లక్షల ముప్పై నాలుగు వేల మూడు వందల ముప్పై మూడు రూపాయలు మరియు యాభై ఐదు పైసలు) మొత్తంను నోటీస్ అందిన తేది నుండి 60 రోజుల లోపు చెల్లించవలసినదిగా కోరుతూ తేది 30-10-2023న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత సదరు బకాయిసొమ్మును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 & 9 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ ఆస్తిని 10-01-2024 వ తేదీన స్వాధీనపరచుకున్నారని ఋణగ్రహీత, హామీదారు మరియు యావన్మంది ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ప్రత్యేకముగా ఋణగ్రహీత, హామీదారు మరియు ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి కెనరా బ్యాంక్ వారికి చెల్లించవలసిన బకాయి రూ.7,34,333.55/- (అక్షరాల ఏడు లక్షల ముప్పై నాలుగు వేల మూడు వందల ముప్పై మూడు రూపాయలు మరియు యాభై ఐదు పైసలు) + వడ్డీ కలిపి మొత్తమునకు లోబడివుంటాయి.

సెక్షన్ 13(8) చట్ట ప్రకారము ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది.

స్థిరాస్తి వివరములు:
పశ్చిమగోదావరి జిల్లా, ఆకివీడు గ్రామం, డి.నెం. 16-59 (16-72/4), ఆర్.ఎస్. నెం.470/4 నందు శ్రీమతి రమాదేవి గాలిదేవర, భర్త: గాలిదేవర శ్రీను పేరునగల 96 చ॥గ॥ స్థలం మరియు అందులోని ఆర్‌సిసి రూఫ్డ్ రెసిడెన్షియల్ బిల్డింగ్ యావత్తు. హద్దులు: తూర్పు: ఉమ్మడి దారి, దక్షిణం: వీరమల్ల వెంకట రత్నం వారసుల గోడ, పడమర: గంగమ్మ కోడు రోడ్డు, ఉత్తరం: వీరమల్ల వెంకట రత్నం కుటుంబం వారి బిల్డింగ్ భాగం.

తేది: 10-01-2024, ప్రదేశం: ఆకివీడు
సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్


జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్‌కు స్వామివారి చిత్రపటం అందిస్తున్న ఆలయ అధికారులు

అంతర్వేదిలో జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ పూజలు

అంతర్వేది, జనవరి 13: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా సఖినేటిపల్లి మండలం అంతర్వేది శ్రీలక్ష్మీనరసింహ స్వామివారి ఆలయానికి శనివారం హైకోర్టు చీఫ్ జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ కుటుంబ సమేతంగా విచ్చేశారు. వారికి ఆలయ అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. స్వామివారి దర్శనం అనంతరం వేదపండితులు మహదాశీర్వచనం అందించారు. ఆలయ అధికారులు స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు.

శ్రీవారి సేవలో జస్టిస్ శేషసాయి


ఆలయం ముందు జస్టిస్ శేషసాయి

తిరుమల, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శేషసాయి తిరుమల శ్రీవారిని శనివారం దర్శించుకున్నారు. ఉదయం వీఐపీ బ్రేక్ సమయంలో ఆలయంలోకి వెళ్లిన ఆయన ముందుగా ధ్వజస్తంభానికి మొక్కుకుని తర్వాత గర్భాలయంలోని మూలమూర్తిని దర్శించుకున్నారు. తమిళనాడు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వైద్యనాథన్, కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ దినేష్ కుమార్, జస్టిస్ వెంకటేష్ నాయక్ కూడా శనివారం శ్రీవారిని దర్శించుకున్నారు.

భృంగి వాహనంపై శ్రీశైల మల్లన్న

▸▸ బ్రహ్మోత్సవాలతో పరవశించిన శ్రీగిరి



శ్రీశైలం, జనవరి 13: శ్రీశైలం మహాక్షేత్రంలో మకర సంక్రాంతి బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. పంచాహ్నిక దీక్షతో ఏడురోజుల పాటు నిర్వహించే బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండో రోజు శనివారం లోకకళ్యాణం కోసం ఆలయంలో స్వామి, అమ్మవార్లకు విశేష పూజలు జరిపించారు. సాయంత్రం భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లు భృంగివాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. సంక్రాంతి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడోరోజు ఆదివారం భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లకు రావణవాహన సేవ నిర్వహిస్తారు.

మల్లన్న సన్నిధిలో జస్టిస్ దుర్గాప్రసాద్‌రావు


స్వామివారి భృంగివాహనసేవలో పాల్గొన్న జస్టిస్ దుర్గాప్రసద్‌రావు

శ్రీశైలం, జనవరి 13: శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి, అమ్మవార్లను శనివారం రాత్రి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జి జస్టిస్ దుర్గాప్రసాద్‌రావు దంపతులు దర్శించుకున్నారు. స్వామివారికి అభిషేకం నిర్వహించుకుని, భ్రమరాంబికాదేవి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం మల్లికార్జునస్వామి, అమ్మవార్ల భృంగివాహనసేవలో పాల్గొన్నారు.

ఏఐఎస్‌టీఎఫ్ జాతీయ కార్యవర్గం ఏకగ్రీవం

కర్నూలు(ఎడ్యుకేషన్), జనవరి 13: ఆల్ ఇండియా సెకండరీ టీచర్స్ ఫెడరేషన్ (ఏఐఎస్‌టీఎఫ్) జాతీయ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు ఎన్నికల అధికారి అన్సారీ శనివారం తెలిపారు. శుక్ర, శనివారాల్లో ఏఐఎస్‌టీఎఫ్ జాతీయ కౌన్సిల్ సమావేశాలు కర్నూలులో జరిగాయి. ఈ సందర్భంగా రెండో జాతీయ కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. ఏఐఎస్‌టీఎఫ్ జాతీయ అధ్యక్షుడిగా ఇంద్రశేఖర్ మిశ్రా (బిహార్), వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి (ఆంధ్రప్రదేశ్) ఎంపికయ్యారు. జనరల్ సెక్రటరీగా సదానందగౌడ్ (తెలంగాణ), వర్కింగ్ జనరల్ సెక్రటరీగా అన్సారీ (మహారాష్ట్ర), కోశాధికారిగా జోసెఫ్ సుధీర్‌బాబు (ఆంధ్రప్రదేశ్), ఉపాధ్యక్షులుగా టి.సుబ్రహ్మణ్యం (తమిళనాడు), శుభోద్ దత్తు (పశ్చిమ బెంగాల్), గంగారాం (రాజస్థాన్), వీరేంద్ర చౌహాన్ (హిమాచల్‌ప్రదేశ్), సురేంద్ర కుమార్ (పంజాబ్), కార్యదర్శులుగా అబ్దుల్ రజాక్ (యూపీ), అష్రఫ్ షేక్ (జమ్మూకశ్మీర్), మనోశర్‌రాజ్ (హర్యానా) ఎంపికయ్యారు. మూడేళ్లపాటు ఈ కమిటీ కొనసాగనుంది. ఏఎస్‌టీఎఫ్ జాతీయ కార్యవర్గంలో తెలుగు రాష్ట్రా ల నుంచి ముగ్గురు ప్రతినిధులు ఎంపిక కావడంపై ఎస్టీయు ఏపీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సాయి శ్రీనివాస్, హెచ్.తిమ్మన్న తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

సీఐడీ కార్యాలయాలకు చంద్రబాబు

▸▸ ఇసుక, మద్యం, ఐఆర్ఆర్ కేసుల్లో సొంత పూచీకత్తులు సమర్పణ

▸▸ కేంద్ర కార్యాలయంలో ఇస్తామన్న టీడీపీ కుదరదంటూ 3 చోట్లకు తిప్పిన అధికారులు

▸▸ టీడీపీ అధినేతపై వైఖరి మార్చుకోని వైనం


కుంచనపల్లిలో కార్యకర్తల కోలాహలం మధ్య చంద్రబాబు కాన్వాయ్, అభివాదం చేస్తున్న చంద్రబాబు

విజయవాడ, జనవరి 13(ఆంధ్రజ్యోతి), తాడేపల్లి/గుంటూరు: టీడీపీ అధినేత చంద్రబాబుపై ఏపీ సీఐడీ అధికారులు మరోసారి తమ వైఖరి ప్రదర్శించారు. ఇసుక, మద్యం, అమరావతి ఇన్నర్ రింగ్‌రోడ్(ఐఆర్ఆర్) కేసులకు సంబంధించి హైకోర్టు ఆదేశాలతో పూచీకత్తులు సమర్పించేందుకు వచ్చిన చంద్రబాబును మూడు ప్రాంతాల్లో తిప్పారు. వాస్తవానికి సీఐడీ కేంద్ర కార్యాలయంలో అన్ని పూచీకత్తులు సమర్పిస్తామని టీడీపీ చెప్పింది. అయినప్పటికీ అధికారులు పట్టించుకోకుండా.. కానూరు, కుంచనపల్లి, గుంటూరుల్లోని మూడు కార్యాలయాల్లోనే సమర్పించాలని భీష్మించారు. దీంతో చంద్రబాబు శనివారం ఆయా కార్యాలయాలకు వెళ్లి పూచీ కత్తులు సమర్పించారు. టీడీపీ హయాంలో ఇసుక, మద్యం, ఐఆర్ఆర్ వ్యవహారంలో అవకతవకలు చోటు చేసుకున్నాయంటూ ఏపీ సీఐడీ అధికారులు నమోదు చేసిన కేసులో చంద్రబాబు వ్యక్తిగత పూచీకత్తులు సమర్పించారు. శనివారం ఆయన హైదరాబాద్ నుంచి హెలికాప్టర్‌లో గన్నవరానికి వచ్చి.. అక్కడి నుంచి కాన్వాయ్‌లో కానూరులోని సీఐడీ ప్రాంతీయ కార్యాలయానికి చేరుకున్నారు. రూ.1.50 లక్షల వ్యక్తిగత పూచీకత్తును సీఐడీ అధికారులకు అందజేశారు. చంద్రబాబు తరఫున మాజీ మంత్రి నక్కా ఆనందబాబు, మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్‌లు సాక్షి సంతకాలు చేశారు.

కుంచనపల్లిలో..

టీడీపీ అధినేత చంద్రబాబు తాడేపల్లి సమీపంలోని కుంచనపల్లిలో ఉన్న సీఐడీ(సిట్) అధికారులకు పూచీకత్తు సమర్పించారు. కుంచనపల్లి వద్ద టీడీపీ నియోజకవర్గ, స్థానిక నేతలు భారీగా హాజరై చంద్రబాబుకు స్వాగతం పలికారు. కాగా సిట్ ఆఫీస్ సమీపంలో పోలీసులు బారికేడ్లు అడ్డుపెట్టి మీడియాను రానివ్వకుండా అడ్డుకున్నారు.

గుంటూరులో..

మద్యం కేసుకు సంబంధించి చంద్రబాబు శనివారం సాయంత్రం గుంటూరులోని సీఐడీ ప్రాంతీయ కార్యాలయానికి వచ్చారు. కోర్టు ఆదేశాల మేరకు రూ.2 లక్షల చొప్పున పూచీకత్తులు సమర్పించారు. మద్యం కేసులో ఏ1 గా ఉన్న విశ్రాంత ఐఏఎస్ అధికారి శ్రీనివాస్ శ్రీనరేష్ శనివారం ఉదయమే పూచీకత్తులు సమర్పించి వెళ్లారు. ఈ కేసులో ఏ2గా ఉన్న మాజీ మంత్రి కొల్లు రవీంద్ర కూడా మధ్యాహ్నమే ష్యూరిటీలు సమర్పించారు. కేసు కోర్టు విచారణలో ఉన్న నేపథ్యంలో చంద్రబాబు ఆయా కేసులకు సంబంధించి మాట్లాడటానికి ఇష్టపడలేదు. గుంటూరు పశ్చిమ ఇన్‌చార్జి కోవెలమూడి రవీంద్ర ఆధ్వర్యంలో చంద్రబాబుకు జిల్లా కోర్టు సమీపంలో ఘన స్వాగతం పలికారు. కాగా, చంద్రబాబు సీఐడీ కార్యాలయానికి వెళ్లే సమయంలో అక్కడ ఉద్రిక్తత నెలకొంది. చంద్రబాబు కాన్వాయ్‌తో వెళ్లేందుకు ప్రయత్నించిన నాయకులు, కార్యకర్తలను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో వారి మధ్య తోపులాట, స్వల్ప వాగ్వాదం చోటుచేసుకున్నాయి.

నిరంకుశ వైఖరి: నరేంద్ర

కానూరులోని సీఐడీ కార్యాలయం ముందు టీడీపీ నేత ధూళిపాళ్ల నరేంద్ర మీడియాతో మాట్లాడుతూ.. చంద్రబాబు విషయంలో సీఐడీ అధికారులు నిరంకుశంగా వ్యవహరించారని ఆరోపించారు. కానూరు, కుంచనపల్లి, గుంటూరు ఇలా మూడు చోట్ల వద్దని మంగళగిరిలో ఉన్న సీఐడీ ప్రధాన కార్యాలయంలో ఈ పూచీకత్తులను తీసుకోవాలని అధికారులకు సూచించామని తెలిపారు. అయినప్పటికీ అధికారులు మూడు చోట్లా వ్యక్తిగత పూచీకత్తులు ఇవ్వాల్సిందేనంటూ చంద్రబాబును తిప్పారని ఆరోపించారు.

సాలూరు వచ్చిన నిర్మలాసీతారామన్

సాలూరు, జనవరి 13: పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు పట్టణానికి కేంద్ర ఆర్థికశాఖమంత్రి నిర్మలా సీతారామన్ శనివారం వచ్చారు. ఉపముఖ్యమంత్రి పీడిక రాజన్నదొరతో పాటు జిల్లా అధికారులు ఆమెకు స్వాగతం పలికారు. నిర్మలా సీతారామన్ భర్త పరకాల ప్రభాకర్ తమ్ముడు పరకాల సుధాకర్ పట్టణంలోని కేవీఆర్ రియల్ ఎస్టేట్‌లో నివాసం ఉంటున్నారు. ఇటీవల ప్రభాకర్ తల్లి కాళికాంబ (నరసాపురం మాజీ ఎమ్మెల్యే) అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె మరణించేవరకు చిన్న కుమారుడు సుధాకర్ వద్దే ఉండటంతో.. ఆమె 12వ రోజు కార్యక్రమాల్లో నిర్మలా సీతారామన్ పాల్గొన్నారు. మధ్యాహ్నం ఆమె తిరిగి పయనమయ్యారు.

హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్‌గా షర్మిల రెడ్డి

అమరావతి, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్‌గా తూర్పుగోదావరి జిల్లాకు చెందిన మేడపాటి షర్మిలరెడ్డి నియమితులయ్యారు. రెండు సంవత్సరాలపాటు ఆమె ఈ పదవిలో కొనసాగుతారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసింది. ప్రస్తుతం హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ దవులూరి దొరబాబు పదవీ కాలం ముగియడంతో ఇటీవలే ఆయన పదవీ కాలాన్ని ప్రభుత్వం పొడిగించింది. అయితే దొరబాబు వచ్చే సాధారణ ఎన్నికల్లో వైసీపీ తరఫున పోటీ చేసేందుకు సన్నద్ధమవుతున్నారు.

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayIndia
www.scr.indianrailways.gov.in

ఇ-టెండరు ప్రకటన నం. DRM/Works/BZA/01/2024 తేది: 12.01.2024

భారత రాష్ట్రపతి తరఫున దిగువ సంతకందారు దిగువ పనుల కొరకు ప్రతిదానికీ ఎదురుగా తెలిపిన తేదీన 15.00 గం.ల వరకు ఇ-టెండర్లను కోరుతున్నారు.

క్ర.సం.1: టెండరు నం. E-01-North-BZA-2024 పని పేరు: COA- కోచింగ్ డిపో COA లో LHB కోచ్‌ల యొక్క అటెన్షన్ కొరకు ప్రస్తుత పిట్స్ యొక్క విస్తరణ మరియు IOH లైన్లు 11&12 పై అదనపు తనిఖీ పిట్ ఏర్పాటు. టెండరు విలువ : రూ. 1,59,88,160/-, బయానా : రూ. 3,64,100/-, పూర్తి చేయు కాలం : 12 (పన్నెండు) నెలలు, ముగింపు తేది: 02.02.2024

క్ర.సం.2: టెండరు నం. E-01-South-2024 పని పేరు: SW-I:BZA డివిజన్: GDR-BZA సెక్షన్: ADEN/OGL సబ్ డివిజన్‌లో రక్షణ పనులు కలుపుకొని ఓపెన్ కట్ విధానం ద్వారా ఆర్‌సిసి బాక్స్‌లతో ORN-3 బ్రిడ్జ్ నం.లు 582 డౌన్ మరియు 582 అప్ యొక్క తిరిగి నిర్మించుట మరియు ఏర్పాటు. టెండరు విలువ : రూ. 2,91,22,421/-, బయానా : రూ. 2,95,600/-, పూర్తి చేయు కాలం : 09 (తొమ్మిది) నెలలు, ముగింపు తేది: 01.02.2024

క్ర.సం.3: టెండరు నం. E-02-South-2024 పని పేరు: విజయవాడ డివిజన్: మెకానికల్ ద్వారా రైల్వే హాపర్స్/ ట్రాఫిక్ బల్లాస్ట్ వేగాన్స్‌లో అదే విధమైన లోడింగ్ మరియు మనుషులు బల్లాస్ట్ వద్ద దూరపు మన్నికైన మిషన్ క్రష్డ్ స్టోన్ బల్లాస్ట్ మరియు 50 ఎంఎం గేజ్ యొక్క సరఫరా మరియు నిల్వ. టెండరు విలువ : రూ. 23,87,36,000/-, బయానా : రూ. 13,43,700/-, పూర్తి చేయు కాలం : 36 (ముప్పై ఆరు) నెలలు, ముగింపు తేది: 01.02.2024

రాగోరు టెండరుదారులు టెండరు ముగింపు తేదీకి ముందు ఏదేని టెండరుకు మార్పులు / సవరణల కొరకు వెబ్‌సైట్ "www.ireps.gov.in" ను దర్శించవలసిందిగా సూచించబడుచున్నారు.

డివిజనల్ రైల్వే మేనేజర్ (పనులు), విజయవాడ
A0057

తదుపరి టెండరు నిబంధనలు/ వివరాల కొరకు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కొరకు వెబ్‌సైట్ : https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in వద్ద దర్శించండి.

చెల్లింపులు సగమే!

పండుగ వేళా రైతుకు అందని డబ్బు

▸▸ లక్ష్యం 37 లక్షలు.. కొన్నది 25 లక్షల టన్నులే!

▸▸ ఆఫ్‌లైన్‌లో ధాన్యం కొనుగోళ్లతో.. మిల్లర్ల ఇష్టారాజ్యం

▸▸ కామన్ రకం బస్తాకు చెల్లించేది రూ.1300లే

▸▸ రవాణా, హమాలీల ఖర్చుల భారమూ రైతులపైనే!

(ఆంధ్రజ్యోతి-అమరావతి)

సంక్రాంతి అంటేనే రైతు పండుగ. పంటలు ఇంటికి వచ్చి.. అవి అమ్మిన డబ్బులతో రైతులు ఆనందంగా జరుపుకొనే పండుగ. ఈ పండుగ వేళ కూడా ప్రభుత్వానికి ధాన్యం అమ్మిన రైతులు చేతిలో డబ్బులు లేక విలవిల్లాడుతున్నారు. ధాన్యం కొనుగోలు చేసిన 21 రోజుల్లో వారి ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామని చెప్పిన ప్రభుత్వం.. రెండు నెలలు కావస్తున్నా ఇంతవరకు డబ్బులు జమ చేయలేదు. ఆర్బీకేల ద్వారా 4,12,838 మంది రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేసిన ప్రభుత్వం.. ఇప్పటివరకు సగం మంది రైతులకు మాత్రమే రూ.2,384 కోట్లను వారి ఖాతాల్లో జమ చేసింది. దీంతో రైతులు అప్పులు చేసి పండుగ జరుపుకోవాల్సిన దుస్థితిలో పడిపోయారు. మరోవైపు ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వ పౌర సరఫరాల సంస్థ లక్ష్యాన్ని కూడా చేరుకోలేదు. ఈ ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా 15 లక్షలకుపైగా హెక్టార్లలో రైతులు వరి సాగు చేయగా.. మొత్తం 85 లక్షల మెట్రిక్ టన్నులకుపైగా ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా. రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను మద్దతు ధరకు కొనుగోలు చేస్తామని ప్రభుత్వ పెద్దలు చెప్పగా.. పీడీఎస్ అవసరాల కోసం 37 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయాలని సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ లక్ష్యంగా నిర్ణయించింది. ఈ సీజన్‌లో ధాన్యం కొనుగోళ్లు దాదాపు ముగిసిపోగా.. ఇప్పటివరకు ఆర్బీకేల ద్వారా 4,12,838 మంది రైతుల నుంచి 25 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేసింది. అంటే ప్రభుత్వం లక్ష్యాన్ని కూడా చేరుకోలేకపోయింది. సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ ఇప్పటికే పీకల్లోతు అప్పుల ఊబిలో కూరుకుపోవడంతో రైతుల నుంచి మద్దతు ధరకు ధాన్యాన్ని కొనుగోలు చేయలేక చేతులెత్తేసింది. దీంతో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ మళ్లీ యథావిధిగా రైసు మిల్లర్ల గుప్పిట్లోకి వెళ్లిపోయింది. పీడీఎస్ అవసరాల కోసం రైతుల నుంచి ధాన్యాన్ని తప్పనిసరిగా ఆర్బీకేల ద్వారా ఆన్‌లైన్ విధానంలోనే సేకరించాలని, ఇలా సేకరించిన ధాన్యాన్ని ర్యాండమ్ పద్ధతిలో రవాణా కాంట్రాక్టర్ల ద్వారా జీపీఎస్‌లు అమర్చిన వాహనాల్లో మాత్రమే రైసుమిల్లులకు తరలించాలని కేంద్ర సర్కారు నిబంధనలను విధించింది. అయితే వరి కోతలు ప్రారంభమయ్యే సమయంలోనే తుఫాను రావడం, ధాన్యం తడిసిపోతుండటంతో రైతులు ఆందోళనకు గురయ్యారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం ఆఫ్‌లైన్‌లో ధాన్యం కొనుగోళ్లకు అనుమతి ఇచ్చింది. ఇదే సదావకాశంగా అధికార పార్టీ నాయకులు, వారి కనుసన్నల్లో నడుస్తున్న రైసు మిల్లర్ల యజమానులు, దళారులు మోసాలకు పాల్పడుతూ దోపిడీకి తెరతీశారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర ప్రకారం 75 కేజీల ధాన్యం బస్తాకు రూ.1530 చెల్లించాల్సి ఉండగా.. దళారులు రూ.1200 నుంచి రూ.1300 వరకు మాత్రమే చెల్లిస్తున్నారని రైతులు వాపోతున్నారు. ఆర్బీకేల్లో గోనె సంచులు కూడా ఇవ్వలేని దుస్థితి నెలకొనడంతో ప్రభుత్వం విధించిన నిబంధనల ప్రకారం ధాన్యాన్ని మద్దతు ధరకు విక్రయించుకోవడానికి రైతులు అనేక పాట్లు పడాల్సి వస్తోంది. ధాన్యం రవాణా, ఎగుమతి, దిగుమతులకు హమాలీ (జీఎల్‌టీ) చార్జీలను ప్రభుత్వమే చెల్లిస్తుందని చెబుతున్నా.. ఎక్కడా వాటిని చెల్లించడం లేదు. దీంతో దళారులు జీఎల్‌టీ చార్జీల కింద బస్తాకు రూ.200 వరకు తగ్గించుకుని డబ్బులు చెల్లిస్తున్నారు. ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో రైతులు ఇచ్చిందే తీసుకుని ఉసూరుమంటున్నారు.

రైసుమిల్లుల లారీల్లోనే ధాన్యం రవాణా

రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించేందుకు ప్రభుత్వం ప్రతి రెండేళ్లకొకసారి టెండరు ద్వారా రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో రవాణా కాంట్రాక్టర్లను నియమిస్తుంది. ఈ టెండర్లు దక్కించుకున్న కాంట్రాక్టర్లు ఆయా జిల్లాల్లో రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైతు భరోసా కేంద్రాల సిబ్బంది కేటాయించిన మిల్లులకు తరలించాలి. కానీ ఈ ట్రాన్స్‌పోర్టు కాంట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్న ధాన్యాన్ని అన్‌లోడ్ చేసుకోకుండా రైసు మిల్లర్లు ముప్పుతిప్పలు పెడుతూ నష్టాలకు గురిచేస్తుండటంతో రవాణా కాంట్రాక్టర్లు పారిపోతున్నారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో ధాన్యం రవాణా కాంట్రాక్టర్లు ఒక్క జిల్లాలో కూడా లేకుండా పోయారంటే.. వారిపై మిల్లర్ల ప్రభావం ఏస్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. దీంతో చేసేదేమీ లేక సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ అధికారులు అదర్స్ పేరుతో రైసు మిల్లర్లకే ధాన్యం రవాణా బాధ్యతలు అప్పగించారు. దీంతో మిల్లర్లందరూ సిండికేట్‌గా ఏర్పడి.. మద్దతు ధరను భారీగా తగ్గించేయడంతోపాటు ధాన్యం రవాణా ఖర్చులను కూడా రైతుల నుంచే వసూలు చేస్తున్నారనే ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి.



భార్యను హత్యచేసి భర్త ఆత్మహత్య

▸▸ మృతురాలు బీఎస్ఎఫ్ ఉద్యోగి

పుల్లలచెరువు, జనవరి 13: జీవితాంతం తోడుంటానన్న భర్తే కాలయముడయ్యాడు. మానసిక బలహీనతో, కుటుంబ కలహాలో తెలియదు కానీ భార్యను చంపి, అనంతరం తానూ ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన శనివారం ఉదయం ప్రకాశం జిల్లా పుల్లలచెరువు మండలం నాయుడుపాలెంలో చోటుచేసుకొంది. బంధువుల కథనం ప్రకారం.. రాచర్ల మండలం, అగ్రహారానికి చెందిన జ్యోతికి పుల్లలచెరువు మండలం నాయుడుపాలేనికి చెందిన నారు వెంకటేశ్వరరెడ్డికి నాలుగేళ్ల క్రితం వివాహమైంది. ఏడాది క్రితం జ్యోతి కేంద్ర సాయుధ దళం (బీఎస్ఎఫ్)లో ఉద్యోగం సంపాదించింది. ప్రస్తుతం ఆమె కోల్‌కతాలో ఉద్యోగం చేస్తోంది. ఇటీవల భార్యభర్తల మధ్య మనస్పర్థలు వచ్చి తరచూ గొడవలు జరుగుతున్నాయి. బంధువులు ఇరువురికి సర్దిచెప్పి శుక్రవారం నాయుడుపాలెంలోని అత్తగారింటికి తీసుకొచ్చారు. శనివారం ఉదయం 10 గంటల సమయంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో వారు మళ్లీ ఘర్షణపడ్డారు. ఈ క్రమంలో జ్యోతి(25) తలపై వెంకటేశ్వరరెడ్డి రోకలిబండతో కొట్టడంతో బలమైన గాయమై అక్కడికక్కడే మృతి చెందింది. అనంతరం వెంకటేశ్వరరెడ్డి(28) కూడా ఫ్యానుకు ఉరి వేసుకొని ఆత్మహత్య పాల్పడ్డాడు. మధ్యాహ్నం 12 గంటల సమయంలో పనికి వెళ్లి ఇంటికొచ్చిన వెంకటేశ్వరరెడ్డి తండ్రి ఎంతసేపటికి తలుపులు తీయకపోవడంతో స్థానికుల సాయంతో తలుపులు బద్దలు కొట్టి చూడగా, అప్పటికే ఇద్దరు మృతిచెందారు. సమాచారం అందుకున్న ఎస్ఐ శ్రీహరి ఘటనా స్థలాన్ని పరిశీలించి, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

కృష్ణానదిలో దూకిన తోడికోడళ్లు

▸▸ ఒకరి మృతదేహం లభ్యం, మరొకరి కోసం గాలింపు

▸▸ అత్తింటి వేధింపులే కారణమని ఆరోపణ


రూపాదేవి, స్వాతి

పెదవేగి, జనవరి 13: ఇంటి నుంచి వెళ్లిపోయిన ఇద్దరు తోటికోడళ్లు కృష్ణానదిలో దూకి ఆత్మహత్యకు యత్నించగా, ఒకరి మృతదేహం లభ్యమైంది. మరొకరి ఆచూకీ కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఏలూరు జిల్లా పెదవేగి మండలం పినకడిమికి చెందిన రూపాదేవి (36), స్వాతి (33) తోటికోడళ్లు. అదే గ్రామానికి చెందిన సమీప బంధువులైన పాలపాటి కామరాజు, తిరుపతమ్మ కుమారులైన శ్రీనివాస్, సాయిశివను పెళ్లి చేసుకున్నారు. శ్రీనివాస్, రూపాదేవికి ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. కుమార్తెకు వివాహం చేశారు. సాయిశివ, స్వాతికి చదువుకుంటున్న ఇద్దరు పిల్లలు ఉన్నారు. కాగా వివాహం జరిగిననాటి నుంచి కట్నం కోసం నిత్యం వేధిస్తుండేవారని గ్రామస్థులు చెబుతున్నారు. శుక్రవారం వేధింపులు ఎక్కువ కావడంతో విసిగివేసారిన తోటికోడళ్లు ఇంటి నుంచి వెళ్లిపోయారు. విజయవాడ వెళ్లి శనివారం మధ్యాహ్నం ఇద్దరూ కృష్ణానదిలో దూకారు. కాగా.. స్వాతి మృతదేహం లభ్యమైందని, రూపాదేవి మృతదేహం కోసం గాలిస్తున్నారని ఎస్ఐ లక్ష్మణ్ తెలిపారు. ఈ ఘటనపై ఆగ్రహించిన మహిళల బంధువులు, అత్తింటిపై దాడికి దిగారు. రాళ్లు రువ్వి, ఇంటిని కొంతమేర ధ్వంసం చేశారు. శ్రీనివాస్, సాయిశివ పరారయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు గ్రామానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.

ఆంధ్రజ్యోతి తలంబ్రాలు

వరుడు కావలెను



★ రెడ్డి / రెండో పెళ్ళి / 42y / విడో, పద్మశాలి / 34y / వెల్ సెటిల్డ్ వధువులకు వరులు కావలెను. ఫోన్ : 9381358331 AJH-002111

★ కుల పట్టింపు లేదు /45y / Widow / ఆంధ్ర / పిల్లలు లేదు / బ్యాంక్ Employee / Good Salary / సొంత ఇల్లు / చదువు ప్రసక్తి లేదు / అందమైన వధువుకు వరుడుకావలెను. ఫోన్ : 9989350417 AJH-002112

★ కుల పట్టింపు లేదు / Widow /48y / ఒంగోలు / Govt. Teacher /Good Salary /Own House / Rents / 1 Girl Settled / Agriculture Lands గల అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్ : 9652268405 AJH-002111

★ 52y / రెండవ పెళ్ళి/విడో / Fair / Govt. Job / పిల్లలు లేదు / సొంత ఇల్లు రెంట్స్ / సొంత ప్రాపర్టీ / ఏలాంటి బాదరబందీలేని ఏకైక వధువుకు వరుడు కావలెను. (కుల/ఆస్తి పట్టింపు లేదు) ఫోన్ : 7995376698 AJH-3535

★ కుల పట్టింపు లేదు / 22y & 24y & 26y & 28y & 29y & 31y & 33y & 34y & 35y & 37y & 39y & 40y & 41y & 43y & 45y & 47y & 49y & 51y & 53y & 54y & 55y & 57y & 58y & 59y / "మానస" (Since 1998) : PH/WA: 9291503949 AJH-3535

★ ఆర్య వైశ్య / 23y & 25y & 27y & 28y & 29y & 31y & 32y & 34y & 35y & 37y & 38y & 39y & 41y & 42y & 44y & 48y & 49y & 50y & 53y & 55y & 56y & 58y & 60y & 62y / జి.సుప్రజా గుప్తా "మానస" (Since 1998) : PH/WA: 9291503949 AJH-3535

★ కుల పట్టింపు లేదు /50y / Widow / ఆంధ్ర / Govt Job /Good Salary / ఒక పాప సెటిల్డ్ / UK / వధువుకు వరుడు కావలెను. తిరుపతి, కడప, అనంతపూర్ వారికి ప్రాధాన్యత. ఫోన్ : 7075948409 AJH-002112

★ కుల, ఆస్తి ప్రసక్తి లేదు / Widow /58y / ఆంధ్ర / R.T.D. Central Govt. Employee / Good Salary / పిల్లలు Settled / Own House / Lands గల అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్ : 8374476725 AJH-002111

★ ముదిరాజ్ /23y, 24y / వధువులు కలరు. Any ముదిరాజ్ , యాదవ, గౌడ, మున్నూరుకాపు వరులు కావలెను. Preferable from Hyd/ Mahaboobnagar ఫోన్ : 9676812525 AJH-14067

★ రెడ్డి /38y, / B.Tech, MBA, Govt. ఆఫీసర్ / మంచి జీతం / తెల్లని అందమైన వెల్ సెటిల్డ్ వధువుకు (కులం / ఆస్తి)తో సంబంధం లేని వరుడు కావలెను. 2వ సంబంధం OK. ఫోన్ : 7396213324 AJH-14067

★ కమ్మ / కుల పట్టింపు లేదు / 45y / 5'4" / గవర్నమెంట్ స్కూల్ హెచ్.ఎం. / సొంత ఇల్లు / పొలం / వెల్ సెటిల్డ్ వధువుకు వరుడు కావలెను. ఫోన్ : 9618637613 AJH-14067

★ (కుల పట్టింపు లేదు) / రెడ్డి / 30y / 5'3" ఎత్తు పెద్ద ప్రాపర్టీ కలిగి తండ్రి లేని వధువుకు 1వ లేదా 2వ వరుడు కావలెను. (ఆస్తి పట్టింపులేదు) Photos whatsapp send me. 9885492498 AJH-002042

★ కమ్మ / కుల ఆస్తి పట్టింపు లేదు / విడో / 38y / 5'4" / డాక్టర్ MD / Fair / (Radiodiagnosis) వెల్ సెటిల్డ్ ఫ్యామిలీ / మంచి ఆస్తులు కలిగిన అందమైన వధువుకు 1, 2వ వరుడు కావలెను. వాట్సాప్ : 8367458626 AJH-002040

★ కుల ఆస్తి పట్టింపు లేదు / రెడ్డి / విడో / 42y / 5'4" / డిగ్రీ / ఓన్ బిజినెస్ / కలిగిన అందమైన వధువుకు Job or Business వరుడు కావలెను. వాట్సాప్ : 9642248792 AJH-002040

★ యాదవ్స్ (గొల్ల) : మొదటి సంబంధం, 26 సంవత్సరాలు, డిగ్రీ, 5.4., యాదవ్స్ 2nd మ్యారేజ్, 32 సంవత్సరాలు, పిల్లలు లేరు. ఆంధ్ర, తెలంగాణలో ఉన్న అమ్మాయిలకు వరులు కావలెను. సెల్ : 9100579008 AJL_180079

★ కమ్మ / కుల ఆస్తి పట్టింపు లేదు / 30y / 5'5" /Fair / B.Tech / ఓన్ చిల్డ్రన్ / డ్రాయింగ్ స్కూల్ / ల్యాండ్ / అపార్ట్‌మెంట్ గల వధువుకు హిందూ రిలేషియన్ వరుడు కావలెను. వాట్సాప్ : 9951237637 AJH-002040

★ రెడ్డి / 30y / 5'4" / M.Tech / Private Employ / Good Salary / మంచి ప్రాపర్టీ /Well Settled వధువుకి వరుడు కావలెను. ఫోన్ : 8897213126 / 8019468462 AJH-002041

★ (ఆచారులు) విశ్వబ్రాహ్మిన్స్ : 26 సంవత్సరాలు, టైలరింగ్ మరియు షాపు మంచి సంపాదన, సొంత ఇల్లు ఉన్న అమ్మాయికి సాంప్రదాయ వరుడు కావలెను. సెల్ : 9100579008 AJL_180079

★ రెడ్డి / 35y / 5'5" / Fair / బిజినెస్ / Functions Halls / Good Income / Farm Lands / Gardens / Well Settled వధువుకి వరుడు కావలెను. ఫోన్ : 8019468462 / 7396608019 AJH-002041

★ కమ్మ / 53y / 5'2" / విడో / G. Employ/ Good Salary / సొంత అపార్ట్‌మెంట్ బాగా స్థిరపడిన వధువుకు వరుడు కావలెను. కుల పట్టింపు లేదు. పిల్లలున్నా OK. Ph: 7396608019 / 8019484384 AJH-002041

★ కాపు : మొదటి సంబంధం, Age -25, సొంత ఇల్లు, డిగ్రీ, ప్రైవేట్ జాబ్, అలాగే సాఫ్ట్‌వేర్, 27 సంవత్సరాలు గల వధువుకు వరుడు కావలెను. సెల్ : 9100579008 AJL_180079

★ వైశ్య / 45y / 5'3" / Fair / డిగ్రీ / Own Hostel / 3 Lakh by Agriculture / Farm Lands / Well Settled వధువుకి వరుడు కావలెను. కుల ప్రసక్తి లేదు. Ph: 8019484384 / 7396608019 AJH-002041

★ కుల పట్టింపు లేదు / విడో / పిల్లలు లేరు / 58 Y / / Bank Manager / ఓన్ కార్ / రెంట్స్ / ఓన్ అపార్ట్‌మెంట్ / మంచి ప్రాపర్టీ గల వధువుకు వరుడు కావలెను. సంప్ర. 93819 77436 AJB-876

★ పద్మశాలి :1st మ్యారేజ్, 25 సంవత్సరాలు , డిగ్రీ, టైలరింగ్, ఫాదర్ ఫార్మర్, ఒక బ్రదర్ మ్యారీడ్, సొంత ఇల్లు ఉన్న అమ్మాయికి వరుడు కావలెను. సెల్ : 9100579008 AJL_180079

వధువు కావలెను



★ మున్నూరుకాపు / 31y/5'8"/ Qly:డిగ్రీ / మంచి జీతం / సొంత ఇల్లు / మంచి ఆస్తి కలిగిన వరుడికి కుల కట్న ప్రసక్తి లేని వధువు కావలెను. డైరెక్ట్ : 9440122661 AJH-3535

★ కమ్మ / 38y/5'6"/ M.Pharm. From UK / Working In Hyd. / మంచి జీతం గల వరునికి Any OC వధువు కావలెను. నో బ్రోకర్స్, డైరెక్ట్ సంప్ర: 9866087170 / 7416468229 AJH-3535

★ కుల, కట్న పట్టింపు లేదు / 35y/5'5" ఎత్తు/ BBA / ప్రైవేట్ కంపెనీలో జాబ్ చేస్తున్న వరుడికి డిగ్రీ ఆపై చదివిన (1వ మరియు 2వ వధువు కావలెను. పిల్లలు ఉన్నా పర్వాలేదు. డైరెక్ట్ Contact:8179526986 AJH-002111

★ కాపు – ప్రైవేటు ఉద్యోగి, తగిన విడో అయినా, పేదరికం అమ్మాయి అయినా పర్వాలేదు. వధువు కావలెను. డైరెక్ట్ నెం : 8297878577 AJH-002112

★ బ్రాహ్మణ / 4y/ రిటైర్డ్ / ఒక బాబు / కుల పట్టింపు లేదు / పొలములు, స్థలాలు, గవర్నమెంట్ పెన్షన్ గల వరునికి వధువు కావలెను. బ్రాహ్మణ వధువుకు ప్రాధాన్యత. డైరెక్ట్ - 7093165687 (వాట్సాప్) / 7396065687 AJH-3535

★ Kaapu : (Caste No Bar SC, ST, Muslim తప్ప) అతి సంపన్నులు, 31, 5.9, M.Tech, ఆదాయం కలిగిన ఉన్నతమైన Familyకి చెందిన అందమైన వరుడికి Any PG Doctor లేదా Any Graduate (M.Tech, MBA, B.Tech, IIT) చదివిన మంచి సాంప్రదాయ కుటుంబంకు చెందిన అందమైన వధువు కావలెను. NO Brokers Direct : 91334 59739 AJB-181701

★ కాపు రెండవ పెళ్ళి డైవర్స్ చదువు B.Com., Age : 39, ఎత్తు 5.7, సొంత ఇల్లు, ప్రైవేటు వ్యాపారం గల వరుడికి చదువుకున్న కుల ప్రసక్తి లేని వధువు కావలెను. డైరెక్ట్ నో బ్రోకర్స్. సంప్ర: 8331878279 AJW-154640

కళ్యాణ వేదిక

★ Free Registration బ్రాహ్మణ మరియు అన్ని కులాల SWE, Govt, Doctors, MNC Matches, Late & 2nd Matchesకై సంప్ర: 9704656103 / 9533608887 (Whatsapp) AJH-3535

★ కావ్య మ్యారేజ్ లింక్స్: 1వ, 2వ, లేట్ మ్యారేజస్, డైవర్సీస్, విడోస్, విడోయర్స్, పెన్షనర్లకు అన్ని కులాల వారికి ఫాస్ట్ సెటిల్‌మెంట్ (స్త్రీలకు ఫ్రీ) సంప్ర:7702526428 AJH-3535

★ లక్ష్మీ మ్యారేజ్ బ్యూరో / కేవలం చౌదరి కులస్తులకు మాత్రమే పెళ్ళి సంబంధాలు చూడబడును. ప్రొ. జాస్తి సైదారావు ఫోన్: 9182731506/9705588313 AJH-002112

★ నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు. కాపు, తెలగ, బలిజ, తూ.కాపు, ము.కాపులకు సంబంధాలు చూడబడును. విడదల సాంబశివరావు. 9391153712 Hyd. AJH-96175

★ కేవలం కమ్మ వారికి మాత్రమే. దేశ, విదేశ, డాక్టర్, సాఫ్ట్‌వేర్ & హై, రిచ్, 1వ, 2వ, లేటు, వధువు, వరుల కోసం సంప్ర. గడ్డిపాటి ప్రభాకర్ రావ్, BE, వాట్సాప్ : 7893841849 AJH-14067

★ గౌడ, ఈడిగ, శెట్టి బలిజ, యాత, శ్రీశైన మాతృమర్తక, శ్రేయోభిలాషులకు మకర సంక్రాంతి శుభాకాంక్షలు. "శుభమస్తు" మ్యారేజ్ బ్యూరో, DSNR, HYD వ్యవస్థాపకులు : స్వర్గీయ ఎస్.కాంతా గౌడ్, ఎస్. రాములు గౌడ్. ఫోన్ : 8790690309 AJH-002340

★ వాసవి విజయవాడ వారి ఆధ్వర్యంలో 26-01-24 వ తేదీ ఉ. 9 గం.లకు 64 వ ఆర్యవైశ్య వధూవరుల ఉచిత వివాహ పరిచయ వేదిక మరియు మ. 2 గం.లకు 19వ పునర్వివాహ పరిచయ వేదిక విజయవాడ K.B.N కాలేజీలో జరుగును. వివరములకు 99895 00130 AJB-1272

గమనిక

ఆంధ్రజ్యోతి తలంబ్రాలు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయంగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. మీరు జరిపే లావాదేవీలకు ఆంధ్రజ్యోతి పత్రిక బాధ్యత వహించదు. కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

తలంబ్రాలు ప్రకటనల కొరకు ఈ క్రింది నంబర్లను సంప్రదించగలరు.
9985921380, 9703618806, 9985921386